సంపుటి :02 సంచిక :264 పేజీలు :06

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శనివారం 27, డిసెంబర్ 2025

## ఆత్మస్థైర్యం పెంపునకు కృత్రిమ అవయవాలు

- రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి


5



# ఆ నిధులు ఎవరి సొమ్ము కాదు!

- అధికార పార్టీ ఎమ్మెల్యేలు నిధులివ్వమంటే గాబరా వద్దు
- రాజ్యాంగం ఇచ్చిన హక్కుతో నిధులు సాధించుకుందాం
- బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో కొత్త సర్పంచ్‌లకు సన్మానం

2





# పెద్ద పురోగతి

## ఎయిర్ పోర్ట్ కోసం ఏఏఐకి భూముల అప్పగింత

- మామునూరు విమానాశ్రయ విస్తరణకు భూసేకరణ పూర్తి
- 223 ఎకరాల ప్రైవేటు భూమి సేకరించిన రెవెన్యూశాఖ
- ఏఏఐ హైదరాబాద్ జీఎం బీవీ రావు బృందానికి అప్పగించిన అధికారులు
- త్వరలో ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం

2

వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జనరల్ మేనేజర్ బీవీ రావు బృందం శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుంది. విమానాశ్రయ విస్తరణ కోసం సేకరించిన 223 ఎకరాల ప్రైవేటు పట్టా భూమిని రెవెన్యూ అధికారులు ఈ బృందానికి అధికారికంగా అందజేశారు. గత కొంతకాలంగా సాగుతున్న భూసేకరణ ప్రక్రియ ప్రస్తుతం తుది దశకు చేరుకుంది. విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులు ప్రస్తుతం జెట్‌స్పీడ్‌లో జరుగుతున్నాయి.

గతంలోనే ఎయిర్‌పోర్ట్ అథారిటీ వద్ద 696.14 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. రన్‌వే విస్తరణ కోసం నక్కలపల్లి, గాడిపల్లి, గుంటూరుపల్లి తదితర గ్రామాల్లో మరో 253 ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. ఇందులో 30 ఎకరాల ప్రభుత్వ భూమి పోగా మిగిలిన 223 ఎకరాల ప్రైవేట్ భూమిని సేకరించే ప్రక్రియను అధికారులు విజయవంతంగా పూర్తి చేశారు.

– అక్షరదర్బార్, వరంగల్

5

## మహిళా భద్రతకు పెద్దపీట

- గతేడాది కంటే తగ్గిన లైంగిక దాడి, గృహహింస కేసులు
- షీటీమ్స్ పర్యవేక్షణతో ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట
- మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం
- ఒక్క ఏడాదిలోనే 196 కేసులు.. 482 మంది అరెస్ట్
- వరంగల్ సీపీ పరిధిలో మొత్తం 14,456 కేసులు
- వాటిలో 65 శాతం కేసులకు పరిష్కారం
- వార్షిక నివేదిక వెల్లడించిన సీపీ సన్‌ప్రీత్ సింగ్



## నిస్వార్థ సేవకు నిదర్శనం ఎన్ఆర్ఆర్

- ప్రజల గుండెల్లో నూకల చిరస్థాయిగా నిలిచిపోతారు..
- నేటి తరం నేతలు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలి..
- నూకల విగ్రహావిష్కరణ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2



# పెద్ద పురోగతి

- ఎయిర్ పోర్ట్ కోసం ఏఏఐకి భూముల అప్పగింత
- మామునూరు విమానాశ్రయ విస్తరణకు భూసేకరణ పూర్తి
- 223 ఎకరాల ప్రైవేటు భూమి సేకరించిన రెవెన్యూశాఖ
- ఏఏఐ హైదరాబాద్ జీఎం బీవీ రావు బృందానికి అప్పగించిన అధికారులు
- త్వరలో ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం



అక్షరదర్బార్, వరంగల్ : వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జనరల్ మేనేజర్ బీవీ రావు బృందం శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుంది. విమానాశ్రయ విస్తరణ కోసం సేకరించిన 223 ఎకరాల ప్రైవేటు పట్టా భూమిని రెవెన్యూ అధికారులు ఈ బృందానికి అధికారికంగా అందజేశారు. గత కొంతకాలంగా సాగుతున్న భూసేకరణ ప్రక్రియ ప్రస్తుతం తుది దశకు చేరుకుంది. విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులు ప్రస్తుతం జెట్‌స్పీడ్‌లో జరుగుతున్నాయి. గతంలోనే ఎయిర్‌పోర్ట్ అథారిటీ వద్ద 696.14 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. రన్‌వే విస్తరణ కోసం నక్కలపల్లి, గాడిపల్లి, గుంటూరుపల్లి తదితర గ్రామాల్లో మరో 253 ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. ఇందులో 30 ఎకరాల ప్రభుత్వ భూమి పోగా మిగిలిన 223 ఎకరాల ప్రైవేట్ భూమిని సేకరించే ప్రక్రియను అధికారులు విజయవంతంగా పూర్తి చేశారు.

### - వేగంగా పరిహారం చెల్లింపు ప్రక్రియ

భూసేకరణలో భాగంగా నిర్వాసితులకు పరిహారం చెల్లింపు ప్రక్రియ కూడా వేగవంతంగా సాగుతోంది. ఇప్పటివరకు 180 ఎకరాల వ్యవసాయ భూమి, 13 ఎకరాల వ్యవసాయేతర భూమికి సంబంధించి సుమారు రూ.220 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారు. మరో రూ.40 కోట్లు చెల్లించేందుకు సిద్ధంగా ఉంచారు. కోర్టు వివాదాల్లో ఉన్న 15 ఎకరాలకు సంబంధించిన నిధులను జిల్లా కోర్టులో డిపాజిట్ చేశారు. సాదాబైనామా భూముల వివరాలను సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియరెన్స్ ఇస్తున్నారు. వివిధ విభాగాల అధికారుల సమన్వయంతో భూమి సరిహద్దుల స్థిరీకరణ పనులు సాగుతున్నాయి.

### - చిన్న సమస్యల పరిష్కరణ

పట్టా పాస్ పుస్తకాలు లేకపోవడం, సర్వే నంబర్ల తప్పుల వంటి చిన్నా చితకా సమస్యలు ఉన్నప్పటికీ రెవెన్యూ యంత్రాంగం వాటిని పరిష్కరిస్తోంది. భూమిని స్వాధీనం చేసుకున్న వెంటనే నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు పిలిచేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ సన్నాహాలు చేస్తోంది. మరో రెండేళ్ల కాలంలోనే మామునూరు నుంచి విమాన సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ పారిశ్రామిక, పర్యాటక రంగాల అభివృద్ధికి ఈ విమానాశ్రయం కీలకంగా మారనుంది. భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తి కావడంతో విమానాశ్రయ కల సాకారమయ్యే రోజులు దగ్గరపడ్డాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఓడల్ టెక్స్‌టైల్ పార్క్, ఐటీ హబ్‌లకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగవుతాయి.



## నిస్వార్థ సేవకు నిదర్శనం ఎన్ఆర్ఆర్

- ప్రజల గుండెల్లో నూకల చిరస్థాయిగా నిలిచిపోతారు..
- నేటి తరం నేతలు ఆదర్శంగా తీసుకోవాలి..
- నూకల విగ్రహావిష్కరణ సభలో మంత్రి పొంగులేటి

అక్షరదర్బార్, మహబూబాబాద్ : నిస్వార్థ సేవకు నిదర్శనం నూకల రామచంద్రారెడ్డి (ఎన్ఆర్ఆర్) నిదర్శనమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. మంత్రిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా నూకల విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నూకల రామచంద్రారెడ్డి విగ్రహాన్ని శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుత తరం రాజకీయ నేతలు ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి ఆకాంక్షించారు. రామచంద్రారెడ్డి దివంగతులై 50 ఏళ్లు దాటినా ఈ ప్రాంత ప్రజలు ఆయన్ను స్మరించుకుంటున్నారంటే ఆయన చేసిన ప్రజాసేవ ఎంతో గొప్పదని పేర్కొన్నారు. నూకల రామచంద్రారెడ్డి భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ తన జీవితాన్ని పూర్తిగా ప్రజా సేవకే అంకితం చేశారని మంత్రి గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల్లో దాదాపు అందరి మంత్రివర్గాల్లో ఆయన పనిచేసినా స్వప్రయోజనాల కోసం ఎప్పుడూ ఆరాటపడలేదని ప్రశంసించారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని లంబాడి తెగకు చెందిన వారికి రిజర్వేషన్లు కల్పించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. నూకల రామచంద్రారెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత రాజకీయ నాయకులు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించాలని మంత్రి సూచించారు. మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహం భవిష్యత్ తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. పర్యటనలో భాగంగా మంత్రి మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, రఘురామిరెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు మురళి నాయక్, కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీలు ఆర్ సురేందర్ రెడ్డి, బి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామికి బంగారు కవచాల సమర్పణ

అక్షర దర్బార్, భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూరు నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారి ఉత్సవ మూర్తులకు భక్తులు భవానంద రెడ్డి–జ్యోతి దంపతులు బంగారు కవచాలను విరాళంగా అందజేశారు. ఈ బంగారు కవచాలను ఆలయ ధర్మకర్తలు గంద్ర జ్యోతి, వెంకట రమణా రెడ్డికి దాతలు అందజేశారు. స్వామివారి సేవలో భాగంగా ఈ విరాళం అందించిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. కార్య



క్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవనానికి స్థలం కేటాయించాలి

### వీఆర్కే పురం సర్పంచ్ రమ్యకు వీవోఏల వినతి

అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం: ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీఆర్కే పురం గ్రామపంచాయతీ పరిధిలో మహిళా భవనం నిర్మాణం కోసం 200 చదరపు గజాల స్థలం కేటాయించాలని గ్రామ సంఘం తీర్మానం చేసి సర్పంచ్ దర్ర రమ్యకు వినతిపత్రం అందజేసింది. నూతన బిల్డింగ్‌ను స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల కోసం ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించేందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ, సంబంధిత సర్పంచ్, కార్యదర్శికి వీవోఏలు దాసరి రేఖ, బండారి శ్రీలక్ష్మి వినతిపత్రం అందజేశారు.

## ఆ నిధులు ఎవరి సొమ్ము కాదు!

- అధికార పార్టీ ఎమ్మెల్యేలు నిధులివ్వమంటే గాబరా వద్దు
- రాజ్యాంగం ఇచ్చిన హక్కుతో నిధులు సాధించుకుందాం
- బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో కొత్త సర్పంచ్ లకు సన్మానం



అక్షరదర్బార్, మహబూబాబాద్ : పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ కేటాయించే నిధులు ఏ ఒక్కరి సొమ్ము కాదని, అవి రాజ్యాంగబద్ధంగా పల్లెలకు వచ్చే హక్కు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మహబూబాబాద్‌లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లను అధికార పార్టీ ఎమ్మెల్యేలు నిధుల విషయంలో ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిధులు ఇవ్వబోమని ఎవరైనా బెదిరిస్తే భయపడాల్సిన అవసరం లేదని, ఆ పైసలు ప్రభుత్వానివే తప్ప ఏ ఒక్క వ్యక్తి సొత్తు కాదని కేటీఆర్ తేల్చి చెప్పారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో ఐదు అంచెల పాలన వ్యవస్థ ఉందని, అందులో గ్రామ సర్పంచ్ పాత్ర అత్యంత కీలకమని కేటీఆర్ వివరించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఏ విధంగా ప్రాముఖ్యత కలిగి ఉంటారో, గ్రామానికి సర్పంచ్ కూడా అదే స్థాయిలో అధికారం కలిగి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఫైనాన్స్ కమిషన్ విడుదల చేసే నిధుల్లో 85 పైసలు నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాకే వస్తాయని గుర్తు చేశారు. ఈ నిధులను అడ్డుకునే అధికారం ఏ ఎమ్మెల్యేకు గానీ, ఏ ఎంపీకి గానీ లేదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో పెద్ద నేత దివంగత నూకల రామచంద్రారెడ్డి విగ్రహాన్ని కొందరు అర్హత లేని వారు ఆవిష్కరించాడం విచారకరమన్నారు. వారు విగ్రహాన్ని ఆవిష్కరిస్తే నూకల రామచంద్రారెడ్డి ఆత్మ క్షోభిస్తుందని పేర్కొన్నారు.

### - ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదు..

అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్పంచ్‌లకు అండగా ఉంటుందని, నిధుల వినియోగంలో ఎవరికీ తలవంచాల్సిన పని లేదని ధీమా ఇచ్చారు. తెలంగాణలో గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పల్లెలు కళ తప్పాయని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి ద్వారా గ్రామాలు అద్భుతంగా అభివృద్ధి చెందాయని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్, డంపింగ్ యార్డు వంటి కనీస సౌకర్యాలను కేసీఆర్ ప్రభుత్వం కల్పించిందని వివరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో పారిశుద్ధ్యం క్షీణించిందని, కనీసం కరెంటు బుగ్గలు మార్చే నాథుడు కూడా లేదని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ సర్పంచ్‌లు గెలిచిన గ్రామాలు అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని, వారి పనితీరు చూసి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు వచ్చేలా ఉండాలని పిలుపునిచ్చారు. తండా వాసులను గౌరవించి వాటిని గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కేటీఆర్ కొనియాడారు. సుమారు 3,400 తండాలను పంచాయతీలుగా మార్చడం వల్ల గిరిజన బిడ్డలు ఈరోజు సర్పంచ్‌లుగా గెలిచి పాలన సాగిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. పెద్ద నేతలమని చెప్పుకునే వారు పార్టీలు మారినా, కార్యకర్తలు మాత్రం కేసీఆర్ వెంటే ఉన్నారని ప్రశంసించారు. లగచర్ల బాధితుల కోసం బీఆర్ఎస్ పోరాటం చేయడం వల్లే ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు. ఢిల్లీకి గులాంగిరీ చేసే నాయకుల తీరు వల్ల తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతింటోందని, కేసీఆర్ చూపిన బాటలోనే పల్లెల అభివృద్ధికి కృషి చేయాలని కేటీఆర్ కార్యకర్తలకు సూచించారు.

# బాధ్యతాయుతమైన దర్యాప్తు జరగాలి

**: జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

అక్షర దర్బార్, భూపాలపల్లి : జిల్లాలో నేర నియంత్రణ, శాంతి–భద్రతల పరిరక్షణ, ప్రజలకు అందించిన సేవల విషయంలో పోలీస్ అధికారుల పనితీరును జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సమీక్షించారు. శనివారం జిల్లా స్థాయి నేర సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, ప్రతి కేసులో నాణ్యమైన, బాధ్యతాయుతమైన దర్యాప్తు జరగడం ద్వారా మాత్రమే బాధితులకు న్యాయం చేకూరుతుందని, నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా అధికారులు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని, గంజాయి అక్రమ రవాణా,



జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేయేలా పర్యవేక్షణ చేయాలని, దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికత వినియోగించి సొత్తు రికవరీ చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా సూచనలు ఇవ్వగా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసింగ్‌ను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ శ్రీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఇన్స్పెక్టర్లు మల్లేష్, నరేష్, మరియు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.



## గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**: చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి**

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు అన్ని విధాలా సహకరిస్తానని గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య అన్నారు. గ్రామంలోని కుమ్మరి కుంట కట్టను చదును చేసి అందంగా తీర్చిదిద్దుతామని ఆమె తెలిపారు. శనివారం గ్రామంలోని 4వ, 5వ వార్డుల్లో సర్పంచ్ ఆదేశాల మేరకు 4వ వార్డ్ మెంబర్ తౌటం నవీన్ కలియ తిరుగుతూ సమస్యలను పరిశీలించారు. డ్రైనేజీ సమస్యలు, రోడ్ల నిర్మాణ అవసరాలను ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వార్డుల్లో ఉన్న ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని, డ్రైనేజీ మరియు రోడ్ల నిర్మాణాలకు గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి అభివృద్ధి దిశగా చర్యలు చేపడతామని సర్పంచ్ తౌటం లక్ష్మి స్పష్టం చేశారు. కార్యక్రమంలో 5వ వార్డ్ మెంబర్ ఎండీ సలీమ బేగం, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంపై దృష్టి

**రుద్రగూడెం సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి**

అక్షర దర్బార్, నల్లబెల్లి: రుద్రగూడెం గ్రామ సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామంలోని పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించడంతో పాటు చిన్నతండ వద్ద గేటు మరమ్మతులు చేయించి గ్రామస్తులకు సౌకర్యం కల్పించారు. ఎన్నికల హామీల అమలు, గ్రామాభివృద్ధే తన లక్ష్యమని సర్పంచ్ తెలిపారు.



## అర్హులకు అక్రెడిటేషన్ ఇవ్వాల్సిందే

**టీయూడబ్ల్యూజే హెచ్ 143 నేతలు**

అక్షర దర్బార్, భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే హెచ్ 143 నాయకులు అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర నాయకత్వ పిలుపుమేరకు జిల్లా జర్నలిస్టులు కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. గత ప్రభుత్వాలు 239 జీవో ఆధారంగా అర్హులైన జర్నలిస్టులకు న్యాయబద్ధంగా అక్రిడిటేషన్ కార్డులు అందించేవని, కానీ ప్రస్తుత ప్రభుత్వం 252 జీవో తీసుకొచ్చి డెస్క్ జర్నలిస్టులు, నియోజకవర్గ జర్నలిస్టులు, చిన్న పత్రికలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. వెంటనే 252 జీవోలో సవరణ చేయాలని డిమాండ్ చేశారు. నేతలు ప్లకార్డులతో కలెక్టరేట్ గేటు ముందు నిరసన వ్యక్తం చేసి, అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంబాల సంపత్, శేఖర్ నాని, బండ మోహన్, తిక్క ప్రవీణ్, విజయ్, రడపాక రమేష్, జగన్, రాజశేఖర్, దేవేందర్, మహేందర్, నరేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కొరతతో రైతుల అవస్థలు

అక్షర దర్బార్, నల్లబెల్లి: యాసంగి సాగు కాలంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నల్లబెల్లి రైతు వేదిక వద్ద యూరియా టోకెన్ల కోసం రైతులు తెల్లవారుజామున నుంచే బారులు తీరుతున్నారు. సరైన సమయంలో యూరియా అందకపోతే పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ, తక్షణమే సరిపడా యూరియా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మెల్యే రేవూరి నివాళి

అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా నడికూడ కేంద్రంలో వార్తా రిపోర్టర్ బొమ్మ అశోక్ తల్లి బొమ్మ విజయ ఇటీవల మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శనివారం నడికూడకు చేరుకుని, బొమ్మ విజయ చిత్రపటానికి పూలమాల వేసి



నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.



## నూతన ప్రజాప్రతినిధులకు ఆరె సంఘం సత్కారం

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలకేంద్రంలో ఆరే కుల ముద్దుబిడ్డలు, శివాజీ వారసులైన నడికూడ గ్రామ నూతన సర్పంచ్ కుడ్ల మలహాల్ రావు, వరికోల్ గ్రామ ఉపసర్పంచ్ ముర్తల భుజంగరావును ఆరే సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. నడికూడ గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వరికెల కిషన్ రావు, నడికూడ మండల అధ్యక్షులు నగేష్, మోకిడి రాజు తదితరులు శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధితో పాటు ఆరే కుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ఓటమి గెలుపునకు తొలిమెట్టు

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

అక్షర దర్బార్, పరకాల: పంచాయతీ ఎన్నికల్లో పోటీపడి ఓటమి చెందిన బీఆర్ఎస్ అభ్యర్థులు మనోధైర్యంతో ముందుకు సాగాలని, ఓటమిని గెలుపునకు తొలి మెట్టుగా భావించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం పరకాల మండలం పోచారం, వెల్లంపల్లి, పైడిపల్లి, కామారెడ్డిపల్లి గ్రామాల్లో



ఆయన పర్యటించి, ఎన్నికల్లో ఓటమి చెందిన పార్టీ అభ్యర్థులను కలిసి ఓదార్చి ధైర్యం చెప్పారు. ప్రజాసేవే లక్ష్యంగా గ్రామాల్లో చురుకుగా కొనసాగాలని సూచించారు.

## దర్గా షరీఫ్ ఉత్సవాల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి

అక్షర దర్బార్, పరకాల: శనివారం నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలోని మహమ్మద్ ఖాజా ఖాద్రి దర్గా యందు ఉర్సు షరీఫ్ అజాజ్ మదర్ షావలి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతిలో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం చాధర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్తాలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు స్వచ్ఛ ఇవం హరిత్ విద్యాలయ రేటింగ్ రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్ ను ఎమ్మెల్యే సన్మానించారు.



# గెలుపోటములు సహజం

## ఓడిన వారు నిరాశ చెందొద్దు
### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



అక్షర దర్బార్, దుగ్గొండి : రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓటమితో నిరాశ చెందాల్సిన అవసరం లేదని ఎన్నికల్లో ఓడిన మీరే నిజమైన విజేతలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం దుగ్గొండి మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి చెందిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. గిర్నిబావి, తొగర్రాయి, తిమ్మంపేట, మహమ్మదాపురం, మల్లంపల్లి, వెంకటాపురం గ్రామాల సర్పంచ్ అభ్యర్థులను స్థానిక నాయకులతో కలిసిన పెద్ది సుదర్శన్ రెడ్డి, భవిష్యత్తులో ఓడిన అభ్యర్థులకు పార్టీలో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాసేవే లక్ష్యంగా పోరాట స్ఫూర్తితో గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని సూచించారు. మీ సేవలను గుర్తించి రాబోయే ఎన్నికల్లో ప్రజలే మిమ్మల్ని ఆశీర్వదిస్తారని తెలిపారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు, అధికారులు అనేక చోట్ల అధికార దుర్వినియోగానికి పాల్పడి బీఆర్ఎస్ విజయాలను తారుమారు చేశారని ఆయన ఆరోపించారు. ఎన్నికల ఫలితాలపై కోర్టుల్లో సవాల్ చేస్తామని, న్యాయపరంగా, చట్టబద్ధంగా పోరాడి గెలుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వర రావు, నియోజకవర్గ యూత్ కన్వీనర్ రాజ్‌కుమార్ శానబోయిన, మాజీ మార్కెట్ చైర్మన్, మాజీ ఎంపీపీ, మండల సీనియర్ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి జాబితాలో పరకాల బస్టాండ్ లేకపోవడం బాధాకరం
### బిజెపి జిల్లా నాయకుడు కుక్కల విజయ్ కుమార్



అక్షర దర్బార్, పరకాల: రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకొని కొత్త డిపోల నిర్మాణం, బస్ స్టేషన్ల అప్‌గ్రేడేషన్, పునరుద్ధరణ, ఆధునీకరణ కోసం రూ.108.02 కోట్లకు పరిపాలనా అనుమతులు పొందిన నేపథ్యంలో, ఆ అభివృద్ధి కార్యక్రమాల జాబితాలో పరకాల బస్టాండ్‌కు చోటు కల్పించకపోవడం బాధాకరమని బిజెపి జిల్లా నాయకులు కుక్కల విజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరకాల బస్టాండ్ ఆవరణలో వాహనాల పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే ప్రస్తుత బస్టాండ్ ప్రయాణికుల అవసరాలకు సరిపోని స్థితిలో ఉందని పేర్కొన్నారు. పరకాల బస్టాండ్‌ను నూతనంగా నిర్మించి, పై అంతస్తుల్లో బస్టాండ్ సౌకర్యాలు, సెల్లార్‌లో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేస్తే పట్టణ అభివృద్ధికి తోడ్పడటంతో పాటు ప్రయాణికుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ అంశంపై పునరాలోచన చేసి పరకాల బస్టాండ్‌ను కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.



## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలి
### జీఓ 252 సవరణకు అడిషనల్ కలెక్టర్ కు టీఎస్ జేయూ వినతి

అక్షర దర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 252లోని లోపాలను వెంటనే సవరించి, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్‌జేయూ) నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ సిహెచ్ మహేందర్‌ను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్‌జేయూ నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుత జీఓ 252 నిబంధనల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు, చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనలను సరళీకృతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌జేయూ ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజువర్ధన్, సీనియర్ జర్నలిస్ట్ మాట్ల సంపత్, ఉపాధ్యక్షులు నాగపురి హరినాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, కమిటీ సభ్యులు పెండల బిక్షపతి, కోటిలింగా చారి తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన కుక్కమూడి సారమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ దేగం సుజాత సుధాకర్ మృతురాలి పార్థివదేహానికి నివాళులర్పించి, దేగం మలహర్ రావు జ్ఞాపకార్థం మృతురాలి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బేగం ప్రతాప్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట రాజుకుమార్, ఉపసర్పంచ్ బోయిని రంజిత్, వార్డు సభ్యులు కుక్కమూడి రాజేందర్, కవిత, దేగం రాణి, నర్సింగం, దేగం శివాజీ, అల్లాపురం ప్రదీప్, మాస మొగిలి, మైదం పద్మాకర్, కుక్కమూడి శ్రీను, మైదం దిలీప్, ధామ రాజు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలి
### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు



నర్సంపేట, అక్షర దర్బార్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను మరింత ఉధృతం చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. శనివారం నర్సంపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా విధానాలు రూపొందిస్తూ కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల హక్కులను హరించే చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ఎన్నో పోరాటాలతో సాధించిన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తూ ప్రజలపై భారం మోపుతోందని అన్నారు. అలాగే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. గ్రామస్థాయిలో పార్టీ శాఖలను బలోపేతం చేస్తూ ప్రజా ఉద్యమాలను విస్తృతం చేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ కుసుంబా బాబురావు వంగల రాగసుధ నాగెల్లి కొమురయ్య మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి జిల్లా కమిటీ సభ్యులు సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం దామ సాంబయ్య మాలోత్ ప్రత్యూష ఎగ్గని మల్లికార్జున్ అప్పనపురి నరసయ్య మాలి ప్రభాకర్ గణిపాక ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నేతల పరామర్శ

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన కొమ్ము సారయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. కాగా, గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఈసంపల్లి కరుణాకర్, దావీద్ కలిసి మృతుడి కుటుంబానికి క్వింటా బియ్యం అందజేశారు. అలాగే ఈసంపల్లి నాగలక్ష్మి–రాజు 50 కేజీల బియ్యం, కొలుగూరి కరుణాకర్ రూ.2వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంద శ్రీనివాస్, రేకంపల్లి గ్రామ 4వ వార్డు మెంబర్ ఇజ్జగిరి రాజన్నతో పాటు గ్రామ నాయకులు ఈసంపల్లి కరుణాకర్, కొలుగూరి భాస్కర్, మంద విజయం, కొలుగూరి తిరుపతి, మంద రమేష్ పాల్గొన్నారు. యూత్ నాయకులు ఈసంపల్లి మహేందర్, మంద అఖిల్, మంద కార్తిక్, ఈసంపల్లి విల్సన్, స్టాలిన్ తదితరులు హాజరయ్యారు.





## నాగుర్ల పరామర్శ

అక్షరదర్బార్, పరకాల: నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన పుస్కూరి రాజయ్య అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు శనివారం గ్రామానికి చేరుకుని, రాజయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారితోపాటు గ్రామ సర్పంచ్ ఐలయ్య ముత్యాలు, సీనియర్ నాయకులు భాష బోయిన కొమురయ్య, సంతోష్ రావు, రాజ వీరు, వంగ ఐలయ్య, సింగవేన కుమారస్వామి, బంగారు బాబు, వరికెల కిషన్, లోని సతీష్, సురావ్ బాపూరావు, శివరావు తదితరులు సంతాపం తెలిపారు.

# మహిళా భద్రతకు పెద్దపీట

- గతేడాది కంటే తగ్గిన లైంగిక దాడి, గృహహింస కేసులు
- షీటీమ్స్ పర్యవేక్షణతో ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట
- మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం
- ఒక్క ఏడాదిలోనే 196 కేసులు.. 482 మంది అరెస్ట్
- వరంగల్ సీపీ పరిధిలో మొత్తం 14,456 కేసులు
- వాటిలో 65 శాతం కేసులకు పరిష్కారం

- వార్షిక నివేదిక వెల్లడించిన సీపీ సన్ ప్రీత్ సింగ్



అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: మహిళల భద్రత విషయంలో వరంగల్ కమిషనరేట్ పోలీసులు మెరుగైన ఫలితాలను సాధించారు. 2025 వార్షిక నేర నివేదికను సీపీ సన్‌ప్రీత్ సింగ్ శనివారం విడుదల చేశారు. ఈమేరకు వరంగల్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. గతేడాది నమోదైన నేరాలను పోలుస్తూ, ఈ ఏడాది నేరాలను వివరించారు. కమిషనరేట్ పరిధిలో గతేడాది 145 లైంగిక దాడి కేసులు నమోదు కాగా, ఈ ఏడాది ఆ సంఖ్య 132కు తగ్గింది. వరకట్న వేధింపుల నేపథ్యంలో వివాహిత మరణాల సంఖ్య గతేడాది పది ఉండగా, ఈ సారి అది నాలుగుకు పడిపోయింది. అలాగే గతేడాది గృహ హింస కేసులు 624 నమోదు కాగా, ఆ సంఖ్య ఇప్పుడు 576కి తగ్గింది. బాలికలు, యువతల అపహరణ కేసుల సంఖ్య సైతం 183 నుంచి 148కి పడిపోయింది. మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ విభాగం కూడా సానుకూల ఫలితాలు సాధించింది. ఆ విభాగ పర్యవేక్షణ కారణంగా ఈ ఏడాది బహిరంగ ప్రదేశాల్లో ఆకతాయిల వేధింపులు ఆగిపోయాయి. ఒకటి.. అరా తప్పు.. పెద్దగా కేసులేవీ నమోదు లేదు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చూపిన అప్రమత్తత వల్ల మహిళలపై జరిగే నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టడం విశేషం. మరోవైపు వేలిముద్రల సేకరణ ద్వారా పాత నేరస్తులను గుర్తించే ప్రక్రియను పోలీసులు వేగవంతం చేశారు. సీసీ కెమెరాల నిఘాను పెంచడం ద్వారా దొంగతనాలకు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

## - మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

మత్తు పదార్థాల వినియోగంపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ ఏడాది 196 గంజాయి కేసులు నమోదు చేసి 482 మందిని అరెస్ట్ చేశారు. సుమారు 1700 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 8.62 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. మాదకద్రవ్యాల సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠాల కదలికలపై నిఘా ఉంచారు. యువత మత్తుకు బానిస కాకుండా కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. గంజాయి సాగు చేసే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడానికి వెనుకాడబోమని సీపీ హెచ్చరించారు.

## - సవాల్ గా సైబర్ నేరాలు

సైబర్ నేరాలు ఈ ఏడాది పోలీసులకు పెద్ద సవాలుగా మారాయి. కమిషనరేట్ పరిధిలో 630 సైబర్ కేసులు నమోదు కాగా బాధితులకు రూ.19.70 లక్షల తిరిగి ఇప్పించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలను చైతన్యం చేయడానికి సోషల్ మీడియాను వినియోగిస్తున్నారు. 1930 హెల్ప్‌లైన్ నంబరుపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సాంకేతిక నిపుణుల సాయం తీసుకుంటున్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు.

## - 65శాతం కేసులకు పరిష్కారం

న్యాయస్థానాల్లో నేరస్తులకు శిక్షలు పడేలా చేయడంలో వరంగల్ పోలీసులు ముందంజలో ఉన్నారు. ఈ ఏడాది 142 కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారు అయ్యాయి. వీరిలో 16 మందికి జీవిత ఖైదు పడగా ముగ్గురికి 20 ఏళ్ల జైలు శిక్ష పడింది. కోర్ట్ మానిటరింగ్ సెల్ పనితీరు వల్ల శిక్షల శాతం 42 నుండి 45 శాతానికి పెరిగింది. సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టడం వల్ల నేరస్తులకు శిక్షలు పడుతున్నాయి. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుందనే భయం నేరాల తగ్గుదలకు దోహదపడుతుందని సీపీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది కమిషనరేట్ పరిధిలో మొత్తం 14,456 కేసులు నమోదు కాగా వాటిలో 65 శాతం కేసులను పోలీసులు పరిష్కరించారు. ఆస్తులకు సంబంధించిన నేరాలు స్వల్పంగా పెరిగినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇళ్లలో చోరీల సంఖ్య గతేడాది 306 ఉండగా, ఈ సంవత్సరం అది 355కి పెరిగింది. వాహనాల దొంగతనాలు 203 నుంచి 245కి పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పగటిపూట జరిగే దొంగతనాలు 110 నుంచి 123కు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో చోరీల నియంత్రణకు రాత్రిపూట మరింత గస్తీ ఏర్పాటు చేస్తున్నట్లు సీపీ తెలిపారు.

## - ట్రాఫిక్ విభాగంలో

రోడ్డు ప్రమాదాల నివారణలో వరంగల్ సీపీ ట్రాఫిక్ విభాగం కీలక పాత్ర పోషించింది. గత ఏడాది రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య 471 ఉండగా ఈసారి అది 443కు తగ్గింది. గాయపడిన వారి సంఖ్య సైతం 1115 నుండి 1,024కు పడిపోయింది. ప్రమాదకరమైన మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు అదుపులోకి వచ్చాయి. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అతివేగం వల్ల జరిగే ప్రమాదాల గురించి వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై భారీగా జరిమానాలు విధిస్తున్నారు.



# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి చేరికలు

అక్షర దర్బార్, నల్లబెల్లి : నల్లబెల్లి మండల కేంద్రంలోని నారక్కపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. మాజీ ఎంపీటీసీ గుండాల రాజకొమురయ్య, అడప సాంబమూర్తి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి నల్లబెల్లి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.  పెద్దిలాంటి నాయకుడు ప్రజలకు అవసరమని అందుకే ఆయనకు అండగా ఉండేందుకు పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

# వేగం పెంచాలి

- ఇన్నర్ రింగ్ రోడ్డు భూ సేకరణపై జిల్లా కలెక్టర్

అక్షరదర్బార్, వరంగల్: జిల్లా కలెక్టర్ చాంబర్‌లో శనివారం ఇన్నర్ రింగ్ రోడ్ అభివృద్ధి పనుల పురోగతిపై  జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, అదనపు కలెక్టర్  సంధ్యారాణితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరాభివృద్ధిలో భాగంగా ఖిలా వరంగల్, ఉర్సు, ఎనుమాముల, గొర్రెకుంట ప్రాంతాల మీదుగా నిర్మాణంలో ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టు వల్ల భూమి కోల్పోయిన భూ నిర్వాసితులకు నష్టపరిహారం త్వరితగతిన చెల్లించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా, నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో ఆర్డీఓ సుమా, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ పాల్గొన్నారు.






# ఆత్మస్థయిర్యం పెంపునకు కృత్రిమ అవయవాలు

- మంత్రి కొండా సురేఖ
- ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరం ప్రారంభం

అక్షరదర్బార్, వరంగల్: దివ్యాంగుల్లో ఆత్మస్థర్యాన్ని పెంపొందించడానికి కృత్రిమ అవయవాల పంపిణీ  చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో  భగవాన్ మహావీర్  వికలాంగుల సహాయ సమితి సహకారంతో వరంగల్ కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగించారు. కాళ్లు చేతులు లేని దివ్యాంగుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, నిర్వాహకులు సీనియర్ ఐఏఎస్ నరహరి సేవలను మంత్రి ప్రశంసించారు. దేశం గర్వించదగ్గ వ్యక్తుల్లో నరహరి ఒకరని, అట్టడుగు స్థాయి నుండి ఉన్నతంగా ఎదిగారని, మారుమూల తండాల్లో అనేక వైద్య శిబిరాలు నిర్వహించారని, వందలాది రక్త దాన శిబిరాలు నిర్వహించారని, వేలాది మంది దివ్యాంగులకు కృతిమ అవయవాలతో పాటు ట్రై సైకిల్ లు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలను అందజేస్తున్నారని మంత్రి కొనియాడారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డా సత్యశారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణితోపాటు కార్పొరేటర్లు ఆడెపు స్వప్న,  బసవ రాజు కుమారస్వామి, కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మెన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ట్రస్టు సీఈఓ రమేష్ బాబు, భగవాన్ మహావీర్  తదితరులు పాల్గొన్నారు



# వసతి గృహం, సత్రాలు ప్రారంభం

అక్షరదర్బార్, రేగొండ: రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో ఎస్డీఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నిర్మించిన పూజారుల వసతి గృహం, అన్నదాన సత్రాలను శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలేకాక సామాజిక సేవకు నిలయాలుగా ఉండాలని అన్నారు. పూజారుల సౌకర్యార్థం వసతి గృహం ఏర్పాటు చేయడం అభినందనీయమని, అలాగే భక్తులకు అన్నదానం అందించే సత్రం ద్వారా సేవాభావం మరింత పెరుగుతుందన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, రంగయ్య పల్లి గ్రామస్తుడు పుల్లూరి బాపురావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రారంభించారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915